గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ. ఎ. రామలింగేశ్వరావు

సివిల్ రివిజన్ పిటిషన్ సంఖ్య.61/2015

ఉత్తర్వు:

పిటిషనరు యొక్క ప్రాజ్ఞులు న్యాయవాది మరియు ప్రతివాది యొక్క ప్రాజ్ఞులు న్యాయవాదులు వాదనలు వినినాము.

2. రంగారెడ్డి జిల్లా, ఎల్.బి.నగర్, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నందలి ఓ.ఎస్.నెంబరు.2047/2011(క్లుప్తంగా విచారణ కోర్టు)లోని ప్రతివాది, ప్రస్తుతం ఇక్కడ పిటిషనరు. రంగారెడ్డి జిల్లా, సరూర్ నగర్ మండలం, కమలా నగర్ నందలి సూట్ షెడ్యూల్ ఆస్థి, పాత నెం.17/100/1తో తత్వమానమైన ఇంటి నెంబరు.13-17-100/1, మొదటి అంతస్థు నుండి ఖాళీ చేయించుటకు మరియు మధ్యంతర బకాయిలు కొరకు పేర్కొన బడిన దావాకు ప్రస్తుత ప్రతివాది దాఖలు చేసెను.పి.డబ్ల్యు-1 మరియు 2ల యొక్క సాక్ష్యముముగిసిన తరువాత, ప్రస్తుత పిటిషనరు పి.డబ్ల్యు-1 మరియు 2ల యొక్క పున:పరిశీలన కొరకు, తిరిగి వెనుకకు రప్పించుట కొరకు, ఐ.ఎ.నెం.939/2014 దాఖలు చేసెను.తేది.29-10-2014నాటి డాకెట్ ఆర్డరు ద్వారా, విచారణ కోర్టు, దానిని కొట్టివేసెను, దానిని సవాలు చేస్తూ ప్రస్తుత సివిల్ రివిజన్ పిటిషను దాఖలైనది.

3. స్పెషల్ మొబైల్ కోర్టు- కం-XI మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు,సైబరాబాద్, ఎల్.బి.నగర్ వద్ద, సి.సి.నెంబరు.1107/2013లో, పేర్కొన్న సాక్ష్యులు వాగ్మూలముతో ప్రస్తుత కేసులోని వాస్తవములతో పరస్పర విరుద్ధమైనవి మరియు, ప్రస్తుత దావాలో పి.డబ్ల్యు-1 మరియు 2 ల యొక్క ప్రస్తుత దావాలో సాక్ష్యము ముగింపు తరువాత పిటిషనరు దాని గురించి తెల్సినదను కారణముపై పి.డబ్ల్యు.1 మరియు 2 లను వెనుకకు పిలుచుట కొరకు దరఖాస్తు వేయబడినది.ఆమె యొక్క సంతకమును, దొంగ సంతకం చేయుట ద్వారా, షరతుల ప్రకారం ఒప్పందం అమలును కోరుతూ, ప్రస్తుత పిటిషనరు దావా వేసెనను ఆరోపణపై సి.సి.నెంబరు.1107/2013 పేర్కొనుచూ, పేర్కొన్న దరఖాస్తులో ప్రతి ప్రమాణ పత్రము వేయబడినది.ప్రస్తుత దావా పరీక్షలో వాగ్మూలకు విరుద్ధముగా, సి.సి.నెంబరు.1107/2013లో వాగ్మూలము ఇవ్వలేదనికౌంటర్ లో ప్రతివాది పేర్కొనెను.

4. వాదముల ఆధారముపై, విచారణ కోర్టు 29.10.2014న ఈ క్రింది డాకెట్ ఉత్తర్వు జారీ చేసెను: పిటిషనరు ఒ.ఎస్.నెంబరు.2047/2011లో పి.డబ్ల్యు-1 మరియు 2ల సాక్ష్యము ఇంతకు ముందే

ముగిసినందున పి.డబ్ల్యు-1 మరియు 2ల నుండి కొన్ని వాస్తవములు రాబట్టుటకు దరఖాస్తు వేయబడినది. ఎదుర్కొను ఉద్దేశ్యముతో, సి.ఆర్.నెంబరు.448/2012లో పి.డబ్ల్యు-1 మరియు 2ల యొక్క రెండు వాగ్మూలములను, పిటిషనరు దరఖాస్తుతో పాటు దాఖలు చేసెను. క్రిమినల్ కేసు నమోదుకు ముందు, సి.ఆర్.నెం.448/2012లో చూడబడిన పత్రములు, సాక్ష్యుల యొక్క వాగ్మూలము లైనందున వల్ల, పేర్కొనబడిన వాగ్మూలము, సివిల్ దావాలో ఎదుర్కొనజాలదు. పి.డబ్ల్యు.1 మరియు 2, సుధీర్ఘంగా ప్రతి పరీక్ష చేయబడుట వలన,ఏ అంశముపై పి.డబ్ల్యు-1, పి.డబ్ల్యు.2లు తిరిగి పరీక్షించబడవల్సియున్నదో, పిటిషనరు వెల్లడించలేదు.అందువల్ల, పిటిషన్ను అనుమతించడానికి ఎటువంటి ఆధారం లేదు.అందువల్ల పిటిషన్ కొట్టివేయబడినది.

5. ప్రస్తుత దావాలో, సాక్ష్య పరీక్ష ముగిసిన తరువాత మాత్రమే, క్రైమ్ నెంబరు.448/2012న, 17-04-2013 మరియు 20-06-2013న పి.డబ్ల్యు.1 మరియు పి.డబ్ల్యు.2 ల వాగ్మూలము గురించి పిటిషనరుకు తెలియవచ్చిన వాస్తవం దృష్ట్యా, ఆ అంశముపై, పి.డబ్ల్యు 1 మరియు2లను ప్రతి పరీక్ష చేయుటకు ఆయన కనుగొనినట్లు ఏవైనా వైరుధ్యమున్నట్లయితే విచారణ కోర్టు పిటిషనర్ను అనుమతించవల్సియుండెను.ఈ పరిస్థితులలో, ఆరోపించబడినవైరుధ్యములుపైఏమైనా ఉన్నట్లైతే, పి.డబ్ల్యు 1 మరియు 2లను పిటిషనరుకు అవకాశం ఇచ్చుటకు ఈ కోర్టు సుముఖంగా ఉన్నది.

6. అందువలన, ఒ.ఎస్.నెంబరు.2047/2011లోని ఐ.ఏ.నెంబరు. 939/2014 లో తేది.29-10-2014 డాకెట్ ఉత్తర్వు రద్దు చేయబడినది మరియు ప్రస్తుత పిటిషనరు ఆరోపిత వైరుధ్యములపైపి.డబ్ల్యు 1 మరియు 2 లను క్రాస్ ఎగ్జామిన్ చేయడానికి అనుమతించబడినది. మరియు ఆ ప్రయోజనం కొరకు విచారణ కోర్టు ఒక తేదిని నిర్ణయించవలెను మరియు ఆపద్ధతి క్రమం 31-12-2015 నాటికి లేక ముందుగా పూర్తి చేయవలెను.

**2.** సివిల్ రివిజన్ పిటిషన్ తదనుగుణంగా పరిష్కరించబడినది..ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు. ఇతరపిటిషనులు, ఏవైనా పెండింగులో ఉంటే,అవి కూడా మూసివేయబడినవి

న్యాయమూర్తి ఎ.రామలింగేశ్వర రావు

తేదీ: 27.11.2015

గమనిక: 01.12.2015 లోపు సిసి జారీ చేయవలెను.బి/ఓ. టిజెఎంఆర్